# భాషన్నా తెలీదు

నేను కొవ్వూరులో పెద్దబోగీలో యెక్కాను. నిండా ప్రజలున్నారు. కూచోడానికి చోటులేక తలుపుదగ్గిరగా కూచున్న ఉత్తర హిందూస్థానం వాళ్ళని మూటలుతీసి జాగా చెయ్యమని సౌజ్ఞచేశాను. తియ్యటానికి వీల్లేదని ఆపాడు. భాషలో గోలచేశారు. నాకు కోపమొచ్చి మూటలెత్తి కిటికీలోంచి పారేస్తానని దడిపించాను. ప్రాణం పోతున్నట్టు అరుస్తో చేతులడ్డంపెట్టి లేచాడో ముసలివాడు. వాడి పక్కనవున్న పిల్లకళ్ళు వాడి గోలని చూసి నవ్వుతున్నాయి. నోరుమాత్రం కళ్ళతో సంబంధం లేకుండా యేదో అరుస్తోంది. సరదాపుట్టి ఆమూట నక్కడే పడేసి ఆ స్థలంలో కూలపడ్డాను. తరవాతకూడా నా మొహం చూస్తో ఆ కళ్ళు నవ్వుతోనే వున్నాయి. కాని ఆ నోరు కోపంగా గొణుకుతోంది. నల్లగారేగి కళ్ళమీదా, చెంపలమీదా, జీరాడేజుట్టూ, ఆంధ్రదేశంలో ఎక్కడా కనపడని పొడుగూ చురుకూ ఐన ముక్కూ, మూర్ఛల్లో మూతలు పడుతున్నకళ్ళూ, ఆమె మొహాన్ని చాలా ఆకర్షణంగా చేశాయి. గట్టిగాబిగించిన రొమ్ము, గుండ్రని గట్టి తొడలూ, నున్నని బుజాలూ, దుమ్ముకొట్టిన బట్టలుకూడా దాచలేక పోయినాయి. మరీ తేరిపారచూస్తే పోకిరిగా వుంటుందని తన నెత్తిమీద నించి యేం చూస్తున్నానా అని ముసలాడు అనుమాన పడతాడేమో ననీ “బ్రౌనింగ్” తెరిచి నా మనసుని బంధించాలని ప్రయత్నిస్తున్నాను. కాని ఆ నవ్వుతో మా యిద్దరికీ ఏర్పడ్డ రహస్య స్నేహం నా మనసుని

తొందరపెడుతూనే వుంది. షర్టుకింద నా బుజం చక్కిలిగింత ఫీలయింది. ముసలాడు నా డబ్బులకోసం వెతుకుతున్నాడా అని చప్పున పక్కకి కళ్ళు వాల్చి చూశాను. బల్లులలాగు రెండు పల్చనివేళ్ళు నా బుజానికీ ఆనుకునే బల్లకీ మధ్యనున్నాయి. మెరిసే రెండుకళ్ళు ముఖాలెత్తి నన్నుచూసి నవ్వాయి. ఆ వేళ్ళకి చెందిన చెయ్యి ముసలివాడి వెనకనించి నావేపు చాచుకునివుంది. ఇటునుంచి ఆమెవంక చూశాను. గోదావరీ నీలజలాల్ని కళ్ళలో ప్రతిఫలింపచేస్తో, స్వదేశపర్వత గంభీరత్వ స్ఫురణలో మమ్మల్నీ రైలునీ మరచి ఏమెరగనట్టు కూచుంది. మెల్లిగా వేళ్లు నా మెడనీ, నా వీపునీ, ప్రేమతో తాకి, నా చేతుల్ని పట్టు వొదిల్చాయి. తిరిగితిరిగి ఒక్క చిరునవ్వుకై ఆమె మొహాన్ని వెతికాను. పైకి తిరిగిన ఆమె పెదవిలో ఒక్క మార్పు లేదు. ఆమె వేళ్ళని వీపుతో నొక్కాను. మెల్లిగా చేతిని జాచాను. కాని ఆ ఒడుపూ ఆ నేర్పూ మొగాడికి నాకు చాతనవుతుందా? ముసలివాడు చప్పున తిరిగిచూసి ఆమెతో కోపంతో ఏదో ఒక్క మాటఅని వూరుకున్నాడు. గోదావరిలో రైలు ఆగగానే మూటలు పట్టుకుని కిందికిదిగి ఆమెని దిగమన్నాడు. ఆమె దిగనంది. కోపంతో కేకలేశాడు. తనస్థలంనించి కదలక ఏదో వాదిస్తోంది. ఇట్లా రెండు నిమిషాలుగోలపడి మూటలు కిందపారేసి, లోపలికొచ్చి దాన్ని జుట్టుపట్టుకుని బరబర యీడ్చాడు. ఇద్దరుముగ్గురు సగంసగం అడ్డపడబోయి తమ కెందుకని వూరుకున్నారు. పడుచుదానికోసం పోట్లాడటం అందరికీ ఇష్టమే. కాని భయమే, సిగ్గే. కిందికిలాగి గుండెల్లో గుద్ది మూటలు దానిమీద పడేసి నడిపిస్తున్నాడు. ఒక్కనిమిషంలో మేమూ నలుగురైదుగురం కిందికి దిగాము. తక్కినవాళ్ళకి తమాషాగా వుందిగావును కాని నాకా ముసలాణ్ని తన్ని, ఆమెని వొదిలించాలని అణుచుకున్నకొద్దీ తుఫాను లేస్తోంది. నావంక నవ్విన చిరునవ్వు, నా బుజాల్ని తాకించిన మాధుర్యం, నాకోసం నావల్ల ఆమె పడుతున్నబాధ—కాని నేను పోట్లాడితే వీళ్ళందరూ

ఏమనుకుంటారు! మధ్య నీ కెందుకంటే ఏ చెప్పను? అదిగాక ఈపిల్లకి మాత్రం ధైర్యముంటుందా? వాడివేపే పలకదా? ఈమె చూపులు చూస్తే మాత్రం వాణ్ణి అక్షణాన కాల్చేట్టో, కత్తితో నరికేట్టో వున్నాయి. రాజమండ్రి స్టేషన్లోదిగి వెళ్ళిచూశాను. ఇంజనుపక్క పెట్టెలో వున్నారు. ఇద్దరూను. నన్నుచూసి ఆదరణగా జాలిగా, ముఖం పెట్టింది. ఏం చెయ్యను? వెనక్కి వొచ్చాను. కాని ఇట్లాంటివాడితో ఆమె ఎంతబాధ పడుతో వుండాలి. దిన దినమూ? చెప్పుకునేందుకు అర్థంచేసుకునేందుకు, తన భాషైనా తెలిసినవాళ్ళులేక ఈ పరదేశంలో వాడు చంపుతూవుంటే— ఇంకా ఏం చేస్తాడో? యెక్కడికి వెడుతున్నారో? నా మీద ఎంత ఆశ పెట్టుకుందో? ఎంత విశ్వసించిందో? కనుక్కుంటే? వెళ్ళి వాళ్ళపెట్టెలో యెక్కి ఎదురుగా నుంచున్నాను. చప్పున నురగలుకక్కుతో లేచి మూట లొక చేత్తో, ఆ పిల్ల జెబ్బనొకచేత్తో పట్టుకుని దిగాడు. పక్కనున్న ఆడ వాళ్ళ పెట్టెలోకి ఆమెని తోసి, తను ఇంకో పెట్టెలోకి ఎక్కాడు. కడియం దాకా నామనసు మనసులో లేదు. ఆస్టేషన్‌లోకి వెళ్ళి ఆమె కెదురుగా ప్లాట్‌ఫారంమీద నుంచున్నాను. లోపలిదీపాల వెలుతురింకా బైటికి పడ టంలేదు పొలాలమీద చల్లనిగాలి వింతగా రైల్ని ఇదేమి వొస్తువా అని అనుమానంతో తాకిచూస్తోంది. కిటికీలోంచి జార్చిన చెయ్యిని పట్టుకు న్నాను. ఆమె వేళ్ళు నావేళ్ళపైన బిగుసుకున్నాయి. గంట కొట్టారు. ఆ వేళ్ళు వొదలలేను నాకళ్ళు ఆమె మొహంనించి పొడుగాటి రోడ్డువెపుకు తిరిగాయి. దయగల ఆ వేడివేళ్ళని పట్టుకుని లోకమంతా ఎంత దీర్ఘ ప్రయాణం చేస్తే నేం? రైలు కదులుతోంది. కొంచెం నడిచాను. ఆగి ఆ చెయ్యిని పట్టుకునేవున్నాను. రైలు ఆమెని లాగింది. ఆ పెట్టెలో ఆమెకాక ఇంకో ముసలమ్మ మాత్రమే వుంది. నేనూ ఎక్కితేనేం? అని చెయ్యిని అట్లానే పట్టుకుని రెండోచేత్తో తలుపు తెరిచాను. అది చూసి ఆమె చప్పున లేచి తలుపుకి అడ్డంగా నుంచుంది, రానీదు. నాప్రాణం చివుక్కుమంది.

నేనింకా రైలువెంట నడుస్తున్నాను. వెనక ఎవరో కేకవేస్తున్నారు. చప్పున నాబుజంమీద చెయ్యేసి ఆమె నా పక్కకి దూకింది. అమ్మా! భాష రాకపోవడంవల్ల ఎంత ప్రమాదం జరిగింది! నేను తనని దిగమని తలుపు తీశాననుకుంది. ముసలాయనా, మూటలూ, నా ట్రాంకూ దాంటో నాభార్య నాగవొత్తులూ, నా యల్. టీ. సర్టిఫికేటూ, నా కాకినాడ ప్రియురాలి వుత్తరాలూ, అన్నీ దూరంగా. ఎర్ర దీపంముందు, నన్నుచూసి భయపడ్డట్టు పరిగెత్తుతున్నాయి. నిర్విణ్ణణియి ఆమె మొహంవంక చూస్తో నుంచున్నాను. మాట్లాడక తెల్లబోయి, చిన్న పిల్లవలె నే నేమంటానో అని నావంక చూస్తో నుంచుంది. 'కావలిసే దిగవా?' అనీ, ఇంకేమో అడగబోయి నవ్వువచ్చి వూరుకున్నాను. ఆమె ఉద్దేశమేమో! తెలీడమెట్లా? ఎవరికైనా హిందూస్తానీ తెలుసునేమో! కాని ఈ వ్యవహారం యెవరికి చెప్పుకోను? స్టేషన్లో మనుషులందరూ వెళ్ళిపోయినారు. మా ఆలోచనా సంఘంలో చేరతలచినట్లు కుంటికుక్క వొచ్చి తోకాడించి మా మొహాలు చూస్తో నుంచుంది. టిక్కెట్లవాడొచ్చాడు. కాకినాడకనికొన్న టిక్కెట్టతనిచేతులో పెట్టాను. ఈమె నడిగాడు. ఏంచెప్పను? ఆమె మాట్లాడక నుంచుంది. తెలుగులో హిందూస్తానీలో అడిగాడు. మాట్లాడ లేదు. నావంక తిరిగాడు. గోలఎందుకని రూపాయి జేబులోనించితీసి చేతులో పెట్టాను. రెండునిమిషాలు మాయిద్దరివంకాచూచి వెళ్ళిపోయి స్టేషనుదగ్గిరిగా నుంచుని చూస్తున్నాడు. ఆమె ముఖమే చెపుతోంది. మా ఇద్దరికీ సజావైన సంబంధంలేదని. మాటన్నా వీలులేని ఆమెని వెంటేసుకుని నడిస్తే, ప్రజలందరూ ఏమంటారు? ఎక్కడికిపోనూ? ఏంచెయ్యను? ఎంత కాలమని? తలెత్తి ఎవరిమొహం చూడ్డానికీ సిగ్గుగావుంది. కని ఆమె నాపక్కన అమాయకంగా విశ్వాసం వూడిపడే కళ్ళతో, గుండ్రని చేతులతో, నల్లని జుట్టుతో, ముందు నేననుభవిస్తాననుకునే సౌఖ్యాల ఆశలతో నా పక్కని నుంచున్నదనే సంతోషంలో, అన్నీ మరిచిపోయి

నాను. నా బట్టలూ, భార్యసొమ్ములూ, పుస్తకాలూ పోతేనేం? జేబులో యాభై రూపాయలూ పక్కన యీపిల్లావుంది. ఇంకేంకావాలి? యీనాడు అట్లా అనుకోనేమో, కాని ఆనాడు అట్లా అనుకోనివాణ్నే ఐతే యెంత నిర్భాగ్యుణ్ణైవుండాలి? నా పెట్టెకోసం సామర్లకోట టెలిగ్రామియ్యాలను కున్నాను, కాని నేనెక్కడవున్నానో ముసలాడు కనుక్కుంటే! ఏమీ యోచనలేకుండా స్టేషనే దాటి యెర్రదుమ్ముతో నిండిన రోడ్డెంబడి ఆమె వెనకా నేనుముందుగా నడిచాము. వూళ్లోకి వెళ్ళడమంటే భయంగా వుంది. ఎవరైనా ఏదో ఒకటి అడుగుతారు. యేం చెప్పను? చిన్న తోట వుంది రోడ్డుపక్కన. ఇద్దరమూ అరటిచెట్టు కింద కూచున్నాము. చీకటి పడుతోంది. గోరువంకలు యెదురుగా ఆమదం చెట్టుమీద మాట్లాడుకుంటున్నాయి. మా కాళ్ళముందు నీళ్ళ మడుగులో బాతులు రెండు యీత్తున్నాయి. మా నెత్తిమీద బృహస్పతివుదయించాడు. నేనామెభుజంమీద చేయ్యేసి ముఖమెత్తి తడిపెదవుల్ని ముద్దుపెట్టుకున్నాను. లేచాము. బాగా చీకటయింది, దూరంగా కనపడుతున్న దీపాలవేపు నడిచాము దోవలో మళ్ళా ఆమెను దగ్గరగా లాక్కుని పక్కగా వొత్తుకున్నాను. జీవితమెంతో ఆనందంగా కనపడ్డది. తిండిలేకపోతేనేం, యిల్లులేకపోతేనేం, ఆ ఎండాకాలపు పైరుగాలిలో నక్షత్రాల కింద ఏగడ్డిలో పడుకుంటేనేం? ఆమె జుట్టు నాచేతులమీద పారాడుతో, ఆమె మెత్తని చల్లని శరీరం నాకానుకుని పడుకుంటే నాకేం కావాలి? దీపాల దగ్గిరిగా వొచ్చాము. అది బోట్లరేవు. యీ బోటులో యెక్కివెడితే, యెక్కడికైతేనేం? అయిదు నిమిషాల్లో గదిమాట్లాడి ఆమెని లోపల కెక్కించాను మిటాయీ, పళ్ళూ, కొని తిన్నాము చీకట్లో గదిలో ఆమెపక్కన కూచున్నాను. మాట్లాడకుండా కూచుంది. ఆమె నన్ను పలకరించాలని యెదురుచూశాను. ఆమెకదలలేదు. నాకోసం రైలులో అంత అమర్ధాపడ్డమనిషి యిట్లా కూచుందేం? దిగులుగా వుందా? ఆకలేస్తోందా? ఏవూరు? ఆ ముసలాడెవరు? అని అడగాలని

వుంది. కాని యెట్లా? ఆమెకి నిజంగా నామీద మనసుందనీ, పోనీ నాపైనే తను యిప్పుడు ఆధారపడివున్నదనీ, ఆమెకి తెలియచేసేట్టు చెయ్యాలనే వుద్దేశ్యపడ్డాను. కిందికి దిగుతున్నట్టుగా జరిగాను. మాట్లాడలేదు. దిగి యిటూ అటూ వెడుతున్నట్టు తిరిగాను. చప్పుడులేదు. లోపలికి చప్పునవెళ్ళి విప్పినకోటు వేసుకుని బైలుదేరి, ఆమెవంక చూశాను. వేలన్నా కదిలించలేదు. నాకెంతో కోపం వచ్చింది. అరగంటసే పెక్కడో కూచున్నాను. పడవబాకా వూదారు. లోపల వొచ్చి కూచున్నాను. ఆమె తలన్నా యెత్తలేదు. రైల్లోపోయిన నాగువాత్తులకీ, 'షా' పుస్తకాలకీ దిగులుదయించింది. మొహం నీళ్ళకేసి తిప్పేసి, ఆమెతో నాకేం సంబంధంలేనట్టు ఠీవిగాసిగరెట్ కాలుస్తో కూచున్నాను. పడవకదిలింది. ఇంక తాళలేక, నేనా అమ్మాయికేసి జరిగి చెంపకింద చెయ్యేసి మొహం తిప్పుకున్నాను. వేడిగా నీళ్ళు నా వేళ్ళకి తగిలాయి. పాపం ముక్కూ మొహమూ యెరగని నాతో సాహసంచేసి వచ్చేసిన యీ ముగ్ధ. యెంత భయపడుతోందో? భాషన్నా నాకు అర్థం కాదుగద! నేనేం చేసినా పడవలసిందేకద? ఇంక నాకంటె దిక్కులేక, నన్నే నమ్మిన ఈ అబలపైన నా మీద మోహం చూపలేదని నిష్కారణ, ద్వేషాన్ని పూని, యిట్లా భయపెట్టి బాధించాను కదా-అని చాలా విచారం కలిగింది. ఆమె తలను గట్టిగా నా కదుముకుని "ఎందుకు దుఃఖం నా పిచ్చిపిల్లా! నిన్ను వొదిలాననుకున్నావా? నిన్ను వొదిలేస్తానా? నేనున్నానుగా? యీ కంఠంలో ప్రాణమున్నన్నాళ్ళు నిన్ను వొదులుతానా? ఎందుకు విచారం ఇట్లారా" అన్నాను.

యామనుకుందో ఆ మాడకి అర్థం; మోహం నాకు వొదిలేసి, ప్రతిమలాగు కూచుంది. ఏమేమో మాట్లాడించాను. నాకుతెలిసిన రెండు హిందూస్తానీ ముక్కలూ. "ఆప్. జావ్, ఖానా కాయా? కోన్‌బస్తీ" ఇవికూడా పలికాను. అట్లానే కూచుంది. మళ్ళీ ఏవో ఆలోచనల్లో పడి నల్లని గట్లకేసి వాటిల్లో మెరిసే మిణుగురు పురుగులకేసి చూస్తో కూచు

న్నాను. ఏదో లాకులవద్ద పడవ ఆగింది. రాత్రి యిట్లానే గడుస్తోందే? నా పైని యెంతో మోహం చూపవలసిన యీ పిల్ల మూటలాగు మూల కూచునివుందే? నిద్రన్నాపోదు. ఇంత త్యాగమూ వృధాకావలసిందేనా? నిద్రరాదు. ఆ మోహం రేపే గాలిలో పడవ సాగగానే ఆమె దగ్గిరికి వెళ్ళి చాలా చనువుగా కావిలించుకున్నాను. మెల్లిగా నా మొహాన్ని నెట్టేసి, తల తిప్పుకుని కూచుంది. ఎందుకంత సిగ్గు! మళ్ళీ మళ్ళీ సమీపించాను. రెండునిమిషాలు వోర్చుకొని తరువాత నిరాకరిస్తుంది. మొదట్లో ఆ అభ్యంతరం కూడా ఆకర్షకంగానే వుంది. వుత్త బిడియం. మొగాణ్ణి నేను చొరవ చెయ్యకపోతే యెట్లా? వెళ్ళి కామంతో మోటసరసం ప్రారంభించాను. స్త్రీని ప్రేరేపించేందుకు వాత్స్యాయను డేమన్నాడాఅని యోచించాను. నన్ను వొదుల్చుకొని గదిబైటికి వెళ్ళింది. ఏమి అవసర మోనని కూచున్నాను. ఎంతసేపటికీ రాదు. వెళ్ళిచూస్తే టాపుమీద ఎవరో కాపు ఆడవాళ్ళ దగ్గరగా కూచునివుంది. ఎట్లా తీసుకురాను లోపలికి? యేమని పిలవను? వెళ్ళి దగ్గిరగా కూచుని వాళ్ళు చూడకుండా చెయ్యి పట్టుకు లాగాను. కాని ఇంకా వాళ్ళదగ్గిరగా జరిగింది వాళ్ళు నవ్వుతున్నట్టు తోచింది నాకు. అధికకోపంతో వొచ్చి గదిలో కూచున్నాను. దాన్ని కాలవలో తొయ్యాలనిపించింది. కృతఘ్నురాలు! ఐనా నా చేతుల్లోంచి యెక్కడికి పోతుందిలే! కాని ఆ రాత్రి వృధాగా గడపవలసిందేనా? నా ట్రంకు పోగొట్టుకున్నదీ, కాన్ఫరెన్సుకి వెళ్ళడం మానేసిందీ. ఇందుకేనా? డబ్బు తీసుకుని వాగ్దత్తంచేసి, మోసంచేసి నిరాకరించే భోగందానివలె ఆగ్రహం కలిగింది దానిమీద. దీన్నేం చేస్తే ఏంతప్పు? అనుకుంటో ఆ కోపంలోనే నిద్రపోయి ఎప్పుడో వులికిపడి లేచాను. నల్లులు కుడుతున్నాయి సుఖంగా లక్ష్మణరావుతోనూ, అతని చెల్లెలితోనూ, మన సుబ్బారావుతోనూ, 'కాన్ఫరెన్సు'లో తిరుగుతో రామవిలాస్ నాటకాలు చూస్తో వుండవలసినవాణ్ణి, యిట్లా యీ చెక్కలమీద వొంటరిగా పడి రాజమండ్రి

వేపు పోతో వుండేగతి పట్టిందిగదా! ఇంతమూర్ఖుణ్ణెట్లా ఐనాను? ఈ పర దేశికన్య నెట్లా నమ్మాను? స్త్రీలమీద కోపంతో పురాణాల్లో రాసిన సంగతు లన్నీ జ్ఞాపకానికి వొచ్చాయి. కాని ఆ అమ్మాయి రైల్లో ఎంత ప్రేమ చూపింది! నన్ను నమ్మి ఆ ముసలివాణ్ని వొదిలి—ఇప్పుడే ఆమె నా పక్కని పడుకుని వుంటే—ఇరవై కాన్పురెన్సులూ, ఇరవై సుబ్బారావులూ, ముప్పైస్థానం నరసింహారావులూ, ఎందుకు ఆ అనుభవంముందు? నే ననుభవించగలిగివుండే ఆనందమంతా స్ఫురణకువొచ్చి కోపమొచ్చింది? నన్నుచూసి నాకే జాలి వేసింది! నన్ను కోరివచ్చిన పిల్లని పోగొట్టుకున్న నిర్భాగ్యుణ్ని. ఆ ముసలాడిమాత్రం చెయ్యలేకపోయినాను. వాడట్లా జుట్టు పట్టుకుని యీడ్చి గుద్దితే బాగానేవుందీ! నేనింత గౌరవంచేసి కోరితే వెక్కిరిస్తోంది ఇట్లాకాదు. వీళ్ళని సాధించేమార్గం దౌర్జన్యమే! బైటికి వెళ్ళి టాపుపైకి చూశాను. స్త్రీలందరూ నిద్రపోతున్నారు. ఆమెమాత్రం మేలుకుని కూచుంది. దగ్గిరికివెళ్ళి చెయ్యిపట్టుకుని మెల్లిగా లాగాను. వెనక్కిలాక్కుంది. నడుంచుట్టూ చేతులువేసి గారాబంచేసి రమ్మన్నాను. వెనక్కి జరిగింది. నాకు చాలా కోపమొచ్చింది. ఇంత యిష్టంలేంది నన్నెందుకంత మోసపుచ్చాలి? చప్పున జుట్టుపట్టుకుని కిందికిలాగాను. చెక్కమీదికి జారింది. మెడ పట్టుకుని ఒకతోపు తోశాను. మోకాళ్ళమీద పడ్డది. వ్యవధానమివ్వక వెంటనే లోపలికి తోశాను. తెప్పరిల్లడానికీ, అరవడానికీ వ్యధిలేక గదిలో చెక్కలమీద పక్కగా పడ్డది. వెంటనేవెళ్ళి వెల్లికిలా తిప్పి చంకలదగ్గర చేతులుఅదిమి మోహంతో ఆమెను సమీపిం చాను చేతులతో బలంగా తోసింది నన్ను. అభ్యంతరమేమో కనుక్కునే వీలులేదు. ఏం చెయ్యను? ఈ పెంకితనానికీ, అన్యాయానికీ కోపం ఎక్కు వవుతోంది నాకు. నా బలమంతా వుపయోగించి, ఆమె చేతుల్ని విరిచి, అదిమి ఆక్రమించుకున్నాను. కాని బలమైన ఆ చేతులు నాకొకపట్టాన స్వాధీనమవుతాయా? ఆ చీకట్లో ఇంక ఆ అమ్మాయీ నేనూ భీమకీచ కులవలె మల్లయుద్ధం మొదలుపెట్టాము. ఆమెది రొట్టెబలం, వరిఅన్నం గాణ్ణి ఎంత మొగాణ్ణయితేమాత్రం గెలవగలనా? ఏం చెయ్యలేక రోష

మొచ్చి. తలకాయ చెక్కలికి వేసి కొట్టాను. నా చేతుల్ని తనచేతుల్తో విడదీసి పట్టుకుని, ఇంక యేంచేస్తావని చూస్తోంది. కళ్ళమీదపడ్డ జుట్టు లోంచి, చప్పున చేతులు వొదుల్చుకుని మళ్ళీ కలియబడ్డాను. వొగరుస్తో మధ్య మధ్య మెల్లిగా ఏవో అంటోంది తన భాషలో! తిట్లేమోనని నాకు సిగ్గేసింది. మీద కూచున్న నన్ను తోసేసి, లేవబోయింది. ఇంక నా శక్తి ఆగదని తోచిందినాకు. ఇంక అన్యాయ యుద్ధం ప్రారంభించాను. ఇష్టమొచ్చిన బూతులన్నీ నోటినిండా తిట్టుకున్నాను. ఆ పడవ చెక్క లన్నీ విరిగేటట్టు వూగాయి. యామైతేనేం నల్లులన్నీ చచ్చివుంటాయి. కింద అసహాయంగా పడివున్న ఆమెని జుట్టంతా పీకాను. బుజాలూ, చెంపలూ, రొమ్ము కొరికాను, గోళ్ళు గుచ్చాను. రెవిక ఒక్క వూపుతో చించి ఆ వక్షాన్నిచూసి జయభేరి మోగించి నవ్వాను. నేనుచేసిన గాట్ల రక్తం నా నోట్లోనే చిమ్మింది. అరవదు, మాట్లాడదు, వూరికే పెనుగుతుంది. ఆ మొద్దు భాషలో ఏమిటో తిడుతుంది. వివస్త్రఐన ఆమెని చూడగానే, నిగనిగలాడే ఆమె తొడలూ, అంటుకునివున్న ఆమె నడుమూ, చూడగానే నాకు మళ్ళీ కోపంపోయి కామమెక్కువైంది. మళ్ళీ చివరిసారి గట్టిగా ప్రయత్నించి, మెలికవేసి బిగబట్టిన ఆమెచేతుల్ని కాని, కాళ్ళనిగాని కదిలించలేక ఎంత ప్రయత్నించినా వుండవలె అమె అంతా దొర్లడంచేత నిరాశపుట్టి నిస్సహాయుణ్ణయి చూస్తో కూచున్నాను? నా వుదృతం తగ్గి పశువువలె ప్రవర్తించిన నా క్రూరత్వానికీ, లజ్జాహీనత్వానికీ నేను సిగ్గుపడి, ఆమెకి మొహం చూపలేక బైటికివచ్చాను. కాని ఆమె మీది కోపం పోలేదు. తలుచుకున్నప్పుడల్లా నాకు మండి పోతోంది. ఇంతలో ఆమె సొమ్మేంపోయింది? అనే భావం వదలదు. పడవ ఆగింది. దూకేసి వెళ్ళి పోయినాను వూళ్ళోకి. వూరి పేరన్నా యెవర్నీ అడగలేదు. ఆమె? ఆమె యేమయిందో! రెవికా, చీరా, లేదంటావా నే నెం చెయ్యను?

★